క్లుప్తంగా

క్రికెట్ పోటీలు ప్రారంభం



బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రాజిరెడ్డి, పార్టీ నాయకులు

నర్సాపూర్: తెలంగాణ సీఎం కప్ క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. కాగా ఆవుల రాజిరెడ్డి బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజుయాదవ్, పలువురు పార్టీ నాయకులు మల్లేశ్, మహేష్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, చిన్న ఆంజిగౌడ్, అశోక్, శ్రీనివాస్‌గుప్తా, నిర్వాహకులు రిజ్వాన్, రషీద్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారతీబాయి కుటుంబానికి అండగా ఉంటాం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



భారతీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రోహిత్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ మాజీ ఎంపీపీ పండరిగౌడ్ భార్య కాంగ్రెస్ నాయకురాలు భారతీబాయి కుటుంబానికి అండగా ఉంటామని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ అన్నారు. ఆదివారం ఖాజాపూర్‌లో ఆయన ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, పద్మారెడ్డి, హైకోర్టు న్యాయవాది కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీమాన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, సురేందర్‌నాయక్, రామ్‌చందర్‌గౌడ్, సుప్రభాత్‌రావు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రం అందజేత



ప్రశంసా పత్రం అందుకున్న రాజుగౌడ్

శివ్వంపేట(నర్సాపూర్): మెదక్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆదివారం ఉత్తమ సేవలకు మండల స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ రాజుగౌడ్‌కు ప్రశంసా పత్రం అందజేశారు.


ధృవపత్రాలు అందజేత



లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దానంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల ధృవపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధు, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుర్గాభవాని, నాయకులు తదితరులున్నారు.

నల్లపోచమ్మకు పూజలు



తునికి నల్లపోచమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి గ్రామ సమీపంలోని నల్లపోచమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం దేవాదాయశాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌స్పెక్టర్, ఆలయ ఇన్‌చార్జి ఈఓ రంగారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేష్, విఘ్నేష్ నల్లపోచమ్మకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు బోనాలు సమర్పించి ఒడిబియ్యం పోసి కుంకుమార్చన చేశారు. దీంతోపాటు పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి, వాహనాలకు పూజలు చేయించారు. ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.



నర్సాపూర్ ఆర్డీఓ ఆఫీసు వద్ద ఆయా శాఖల ఉద్యోగులతో ఎమ్మెల్యే సునీతారెడ్డి



పాపన్నపేట(మెదక్): ఏడుపాయల దుర్గమ్మ



రేగోడ్(మెదక్): జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



రామాయంపేటలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): జాతీయజెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



అల్లాదుర్గంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ



శివ్వంపేటలో..

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



మెదక్ మున్సిపాలిటీ: సిద్ధార్థ మోడల్ స్కూల్ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు



కొల్చారం(నర్సాపూర్): సమరయోధుల వేషధారణలో విద్యార్థులు



వెల్దుర్తి(తూప్రాన్): రెవెన్యూ కార్యాలయంలో..



టేక్మాల్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



తూప్రాన్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న ఆర్డీఓ జయచంద్రారెడ్డి

జాతీయ జెండాకు అవమానం

వెల్దుర్తి(తూప్రాన్): రిపబ్లిక్ డే పర్వదినాన మండల కేంద్రం వెల్దుర్తిలోని వ్యవసాయ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు అవమానం జరిగింది. జెండాలో కొంతభాగం కుట్టు ఊడిపోయి చిరిగిపోయినా అవేమీ పట్టించుకోకుండా యథావిధిగా ఎగురవేసి చేతులు దులుపుకున్నారు. కార్యాలయం వద్ద ఏఓ ఝాన్సీ, జెండా ఎగురవేయాల్సి ఉండగా, ఆమె సకాలంలో హాజరుకాకపోవడంతో క్రిందిస్థాయి అధికారి ఏఈఓ మజీద్ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏఓ ఝాన్సీ మెల్లగా విధులకు హాజరయ్యారు. చిరిగిన జెండా ఎగురవేయడంపై ఏఓ, ఏఈఓలను వివరణ కోరగా, కుట్టు ఊడిపోయిన జెండా ఎగురవేస్తే తప్పేంటంటూ ఎదురు ప్రశ్నించారు. జాతీయ జెండాను అవమానించడమే కాకుండా క్రిందిస్థాయి సిబ్బందితో జెండా ఎగురవేయించిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఎగురవేసిన చిరిగిన జాతీయ జెండా

కాంగ్రెస్‌లో రెండు వర్గాలు ఘర్షణ

- జెండా సాక్షిగా భగ్గుమన్న విభేదాలు
- రేగోడ్‌లో దిగజారుతున్న పార్టీ

రేగోడ్(మెదక్): జాతీయ జెండా సాక్షిగా కాంగ్రెస్‌లో విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎస్.దిగంబర్‌రావు జెండా ఆవిష్కరించారు. రేగోడ్ మండల కేంద్రానికి ఏ పదవులు అవసరం లేదా, నాలుగు పథకాలకు సంబంధించిన పైలట్ గ్రామం రేగోడ్ గ్రామాన్ని ఎందుకు ఎంపిక చేయలేదని స్థానిక నేత ఒకరు దిగంబర్‌రావును నిలదీశాడు. మరో వర్గం అక్కడికి చేరుకోగానే రెండు వర్గాలు ఘర్షణకు దిగారు. అధికార పార్టీలో రెండు వర్గాలు చేసుకున్న గొడవ చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పచ్చగడ్డి వేస్తే బగ్గుమనే స్థాయికి చేరుకొని పార్టీ రోజురోజుకు దిగజారుతోంది. రెండు వర్గాలుగా పార్టీ చీలిపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీలో గ్రూపు తగాదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇలాగే కొనసాగితే త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తారా అనే అనుమానాలు కూడా లేకపోలేవు.



ఘర్షణ పడుతున్న కాంగ్రెస్ నేతలు

గూడూర్‌లో ఇరు వర్గాల వాగ్వాదం

శివ్వంపేట(నర్సాపూర్): మృతి చెందిన వ్యక్తికి అంత్యక్రియల కోసం స్థలం విషయంపై ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్న సంఘటన మండలంలోని గూడూర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బనిగి మృతి చెందడంతో దర్గా ప్రాంతంలోని ముస్లింల స్థలంలో అంత్యక్రియల కోసం తవ్వకం చేయడంతో గ్రామస్తులు నివాసగృహాలకు దగ్గర దూరంగా నిర్వహించాలని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్ఐ మధుకర్‌రెడ్డి, ఉప తహసీల్దార్ ఇరువర్గాలకు నచ్చచెప్పారు.

సికింద్లాపూర్ జాతరలో ఇరువర్గాల ఘర్షణ

మండల పరిధి సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి జాతరలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. జాతరకు వచ్చిన పలువురు భక్తులు మద్యం మత్తులో దాడులు చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన భక్తులు, వీరారెడ్డిపల్లికి చెందిన వ్యక్తులు గొడవపడి కర్రలతో దాడి చేసుకున్నారు. పలువురు 100 కాల్ చేయడంతో శివ్వంపేట పోలీసులు సంఘటన వద్దకు చేరుకుని ఇరువర్గాలను చదరగొట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

సంక్షిప్త వార్తలు

◆ **వాటర్ ప్లాంట్ ప్రారంభం**

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన బొప్పిడి సిద్దారెడ్డి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు మంగా కృష్ణారెడ్డి స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసచారి, నాయకులు తదితరులున్నారు.

◆ **కార్మికులకు బీమా అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రం మనోహరాబాద్‌లో గ్రామ పంచాయతీ కార్మికులకు మాజీ ఎంపీటీసీ దంపతులు లతవెంకటేష్‌గౌడ్ తమ సొంత నిధులతో ప్రతీ ఒక్కరికి రూ. 5 లక్షల విలువైన బీమా చేయించారు. ఈ పత్రాలను ఆదివారం గ్రామ పంచాయతీ వద్ద కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వీరు కీలకమని, అందుకోసం వారికి బీమా అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రూపగౌడ్, జావీద్‌పాషా, జిల్లా పంచాయతీ కార్మిక కార్యదర్శి ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

◆ **మినరల్ వాటర్ మిషన్ అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని రంగాయపల్లి ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన పిరంగి రమేశ్ తన సొంత నిధులతో రూ. 45 వేల విలువైన మినరల్ వాటర్ ఆక్వామిషన్ ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, నర్సింహస్వామి, పెద్దబాల శ్రీనివాస్, అశోక్, లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాగ్సాన్‌పల్లి విద్యార్థికి విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు



అవార్డు అందుకుంటున్న యశ్వంత్

పాపన్నపేట(మెదక్): తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శనలో నాగ్సాన్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి యశ్వంత్ విలేజ్ ఇన్నోవేటర్ అవార్డు అందుకున్నారు. విద్యార్థి తయారు చేసిన పాఠశాలలో వృథా నీటితో ఆటోమేటిక్‌గా యూరినల్స్ క్లీనింగ్ ఆవిష్కరణ రాష్ట్ర స్థాయిలో ఎంపికైంది. ఆదివారం పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని విద్యార్థికి అవార్డును అందజేశారు. హెచ్‌ఎం రాంకిషన్, గైడ్ ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట(మెదక్): వాహనం ఢీకొని తీవ్రగాయాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. చేగుంట మండల కేంద్రంలో నివాసం ఉండే బీహార్‌కు చెందిన సంచార్‌షా మంగళవారం రాత్రి చేగుంట వైపు నడుస్తూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా, శనివారం రాత్రి మృతి చెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ సేవా అవార్డుల అందజేత

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని వివిధ శాఖల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన 88 మంది అధికారులను ఎంపిక చేసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో ఈ అవార్డులు అందజేశారు.

తహసీల్దార్‌లు సయ్యద్ కరీం (నార్సింగి), మహేశ్(నర్సాపూర్), టి.ముత్యాలు (తూప్రాన్), నాగరాజు, (సీఐ, మెదక్‌టౌన్), శైలెందర్(ఆర్ఐ, ధార్, మెదక్), వెంకట్‌రాజుగౌడ్ (సీఐపీ, రామాయంపేట), సుభాష్‌గౌడ్(ఎస్ఐపీ, మనోహరబాద్), శంకర్(ఎస్ఐపీ, పెద్దశంకరంపేట), యశ్వంత్(ఆర్ఎస్ఐ,ధార్, మెదక్), రాంబాబు (ఏఎస్ఐ, చేగుంట), శివకుమార్ (ఏఎస్ఐ,మెదక్‌రూరల్), అరిఫ్‌అలీ(ఏఆర్ఎస్ఐ,ధార్, మెదక్), సత్యనారాయణ (ఏఆర్‌హెచ్‌సీ,ధార్,మెదక్), ఇలియాస్‌రెడ్డి(హెచ్‌సీ, కౌడిపల్లి), సురేందర్ (హెచ్‌సీ,డీసీఆర్‌బీ, మెదక్), వినయ్(హవేళిఘణాపూర్), రాంసింగ్ (పీసీపెద్దశంకరంపేట), విఠోబా (పీసీ, అల్లాదుర్గ్), రాజాగౌడ్(పీసీ,డీఎస్‌బి,మెదక్), చంద్రం(పీసీ,తూప్రాన్), కృష్ణ(పీసీ, తూప్రాన్), నాగరాజు (పీసీ,డీసీఆర్‌బీ,మెదక్), లక్ష్మీకాంతం (పీసీ, క్లూస్‌టీం), అర్జున్ (జూనియర్ అసిస్టెంట్,డీపీఓ, మెదక్), నర్సింలు (ఏఆర్‌పీసీ,ధార్,మెదక్), సుధీర్(హెచ్‌జీ,అల్లాదుర్గ్), కిష్టయ్య(హెచ్‌జీ,ధార్,మెదక్), సందీప్ (హెచ్‌జీ, ధార్,మెదక్), శివరాజ్ (ఎక్సైజ్‌శాఖ, మెదక్), విజయభాస్కర్ (ఆడిట్ డిపార్ట్‌మెంట్, మెదక్), రవీందర్(సైట్ ఇంజనీర్, టీఎస్‌ఈడబ్ల్యుఐడీసీ, మెదక్), డాక్టర్ సృజన (డిప్యూటీ డీఎంహెచ్‌ఓ, నర్సాపూర్, డాక్టర్ నవీన్ (పీఓ–టీబీ, మెదక్), భాస్కర్(శానిటరి ఇన్‌స్పెక్టర్, మున్సిపాలిటీ, తూప్రాన్), ప్రవీణ్(ఓఎస్,శానిటరి జవాన్,రామాయంపేట), మధుసూదన్(మేనేజర్, మున్సిపాలిటీ, నర్సాపూర్), ఉమాపతి(ఎస్‌పీహెచ్‌డబ్ల్యూ,మున్సిపాలిటీ, మెదక్), శ్రీకాంత్ (ఓఎస్,ట్రైబల్ డిపార్ట్‌మెంట్,మెదక్), హర్ష (కార్యాలయ ఏఓ, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్,మెదక్), సునీల్‌గాంధీ(చీఫ్ మేనేజర్, ఎస్‌బీఐ, నర్సాపూర్), నందకిశోర్(బ్రాంచ్ మేనేజర్, ఎస్‌బీఐ, రామాయంపేట), షకీల్‌బాబా(కమర్షియల్‌ట్యాక్స్ డిపార్ట్‌మెంట్,మెదక్), నరేష్(ఫైర్ డిపార్ట్‌మెంట్,మెదక్), స్వరూప(సీడీపీఓ, రామాయంపేట), వసుమతి (సీడీపీఓ, నర్సాపూర్), శోభ(అంగన్‌వాడీ టీచర్, మెదక్), ఖాజాబేగం(అంగన్‌వాడి టీచర్,అల్లాదుర్గ్), పవన్‌కుమార్ (పీఆర్ఎస్‌డీ, నర్సాపూర్), శ్రీనివాస్‌రెడ్డి (ఇరిగేషన్, చిన్నశంకరంపేట), జగన్‌మోహన్ (ఫారెస్ట్, మెదక్), గీతా(ఫారెస్ట్,రామాయంపేట రేంజ్), వేణు(ఫారెస్ట్,మెదక్‌రేంజ్), లక్ష్మణ్ (ఫారెస్ట్,రామాయంపేట), దివ్య (మిషన్‌భగీరథ ఇంట్రా,తూప్రాన్), బాలకృష్ణ (మిషన్‌భగీరథ గ్రిడ్,మెదక్), అహ్మద్ అలీ (విద్యుత్‌శాఖ,కొల్చారం), కనకయ్య (విద్యుత్‌శాఖ,చిన్నశంకరంపేట), నీలకంఠం(ఎంఈఓ, మెదక్), రమేశ్(డీఈఓ, డీపీఓ, మెదక్), శ్రీనివాస్(వెటర్నరి పీహెచ్‌సీ, డి.ధర్మారం), రామకృష్ణ (వెటర్నరి పిహెచ్‌సీ, కాగజ్‌మద్దూర్), జావేద్‌అలీ (ఆర్‌అండ్‌బీ,మెదక్), రామేశ్వర్‌గౌడ్(ఎంపీడీఓ,హవేళిఘణాపూర్), వెంకటేశ్వర్‌రెడ్డి (ఎంపీడీఓ, మనోహరబాద్), షాదుల్లా(ఆర్టీసీ,మెదక్), అబేద్‌మియా (ఆర్టీసీ,నర్సాపూర్), విజయలక్ష్మి (ఆర్టీసీ, మెదక్), చరణ్‌కుమార్(ల్యాండ్, సర్వే, రికార్డ్స్, మెదక్), సంతోష్‌కుమార్(రూరల్ డెవలప్‌మెంట్, మెదక్), ఆయా శాఖల నుంచి మొత్తం 88 మందిని ఎంపిక చేసి అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

– జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలని జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె స్థానిక రైతువేదికలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన చిలప్‌చెడ్ గ్రామ అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్‌రెడ్డి, ఎంపీడీఓ ఆనంద్, తహసీల్దార్ ముసాద్దీక్, మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌గౌడ్, ఎంపీఓ శరత్‌కుమార్‌రెడ్డి, ఏపీఓ శ్యామ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పైలట్ గ్రామంగా ఎంపికైన శభాష్‌పల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు 49, రైతు భరోసా 529, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 50, రేషన్ కార్డుల 49 లబ్ధిదారులకు అర్హత పత్రాలు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి అందజేశారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అర్హత పత్రాలను అందజేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 85 మందికి, ఇందిరమ్మ ఇళ్లు 84 మందికి, రైతు భరోసా 348 మందికి, కొత్త రేషన్ కార్డులు 41 మందికి అందజేశారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): పత్రాలు అందిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి

చేగుంట(తూప్రాన్): మండలంలోని జెత్రం తండాలో 335 మందికి రైతు భరోసా, ముగ్గురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 81 మందికి కొత్త రేషన్‌కార్డులు, 89 రేషన్ కార్డులు, 113 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందించారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల పత్రాలను పీఆర్‌ఈఈ నర్సింలు అందజేశారు.

అల్లాదుర్గం(మెదక్): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నడిమి తండాకు మంజూరైన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ఉత్తర్వులు అందజేశారు.



నిజాంపేట(మెదక్): నందగోకుల్‌లో మంజూరు పత్రాలపై ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ధర్మారం, మాసాయిపేట మండలంలోని హకింపేటలో ఆయా పథకాలను అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. రైతు భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోగ్రాం ప్రత్యేక అధికారులు అర్హత పత్రాలు అందజేశారు.

ధ్రువపత్రాల పంపిణీ

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని వల్లూర్‌లో 277 రైతుభరోసా, 78 ఇందిరమ్మ ఇళ్లు, 57 రేషన్‌కార్డులు, 26 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ధ్రువపత్రాలను అధికారులు లబ్ధిదారులకు అందించారు.